GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 16 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు



**పటాన్ చెరు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:**

గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ, ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ నడిబొడ్డు వద్ద బొడ్రాయి నుండి పోతురాజుల విన్యాసాల మధ్య ఎడ్లబండ్లతో ఊరేగింపు ప్రారంభమైంది. గ్రామ ప్రజలు ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకొని, అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

2లో

## విద్యార్థులకు నాణ్యత మైన భోజనం అందించాలి..

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రుచికరమైన నాణ్యతతో కూడిన భోజనం అందించాలని మండల విద్యాధికారి అబ్దుల్ రహమాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల/కళాశాలను,కస్తూర్బా గాంధీ పాఠశాలను మండల విద్యాధికారి అధికారి అబ్దుల్ రెహమాన్ ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాని పరిశీలించారు.భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి ఎంఈఓ తెలుసుకోగా మోడల్ పాఠశాలల్లోని విద్యార్థులు బియ్యం బాగా లేక అన్నం సరిగ్గా అవ్వడం లేదని చెప్పారు.బియ్యాన్ని తిరిగి పంపించేలా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని విద్యార్థులకు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యతతో మెను ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు.వంటల్లో నాణ్యత, శుభ్రత పాటించాలని సూచించారు. తాజా కూరగాయలు, అకుకూరలతో భోజనం వండాలని, మెనూ బోర్డులను అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలన్నారు. రోజు వారీగా విద్యార్థులకు అందిస్తున్న మెనూపై ఆరా తీశారు.



## ప్రభుత్వ హాస్టల్, గురుకుల విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలి

**దేవరకొండ టౌన్ జులై 15 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ ముదిగొండ గురుకుల హాస్టల్ లో మొన్న జరిగిన ఫుడ్ పాయిజన్ కు స్పందించి దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి రాజస్వ మండలాధి కార్యాలయము దేవరకొండ నందు మంగళవారం రోజు దేవరకొండ డివిజన్లో ఉన్న ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల ప్రినిపల్స్ మరియు ప్రభుత్వ హస్తల్స్ వార్డెన్స్ లతో రాజస్వ మండలాధికారి దేవరకొండ సమీక్షా సమావేశములో విద్యార్థులకు మంచి పౌషికమైన ఆహారము అందించాలని వంట గది యందు పరిశుభ్రత పాటించాలని మరియు విద్యార్థులకు ప్రతి రోజు వారి ఆరోగ్యస్థితులను చూసుకోవాలని, ప్రతి రోజు మెనూ పాటించాలని ఆదేశించినారు ఇట్టి సమావేశంలో ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల ప్రినిపల్స్ మరియు ప్రభుత్వ హస్తల్స్ వార్డెన్స్ హెడ్ క్వార్టర్ లో ఉండాలని సమీక్షా సమావేశము యందు ఆదేశించినారు

## జీరో ఎఫ్ఐఆర్ కేసులపై నిర్లక్ష్యం తగదు...

**జిల్లాలోని పోలీస్ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం...!**

**డయాల్ 100 ఫిర్యాదుల పై నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలి...**

**జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, ఐపీఎస్...!**

2లో

# జీరో ఎఫ్ఐఆర్ కేసులపై నిర్లక్ష్యం తగదు...


**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ,నేర నియంత్రణకు కట్టుబడి ఉన్నామని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని పోలీస్ అధికారులతో నిర్వహించిన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీరో ఎఫ్ఐఆర్ కేసుల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.జిల్లాలో నమోదైన కేసుల వివరాలను,ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.డీఎస్పీ, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి,వాటిని తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.దీనివల్ల బాధితులకు సత్వర న్యాయం అందుతుందని,న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని అన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో,ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీటీవీల ఏర్పాటును వేగవంతం చేయాలని సూచించారు. సీసీటీవీలు నేరాల నియంత్రణలో,నేరస్తులను గుర్తించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన చెప్పారు.నిరంతరం వాహన తనిఖీలు (వెహికిల్ చెకింగ్), డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలని,తద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ ను పెంచాలని, వీటిని పూర్తిస్థాయిలో అరికట్టాలని ఆదేశించారు. ప్రమాదాలు, ఆత్మహత్యలు జరగకుండా నివారించేందుకు గ్రామాలు,పట్టణాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తూ,ప్రజలతో స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించాలని చెప్పారు.ప్రతి పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ పద్ధతి (సోర్ట్, సెట్ ఇన్ ఆర్డర్, షైన్, స్టాండర్డైజ్, సస్టెయిన్)ని తప్పకుండా పాటించాలని, పరిశుభ్రత, క్రమశిక్షణతో కూడిన వాతావరణాన్ని నెలకొల్పాలని ఆదేశించారు.కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో ఎటువంటి నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు.పోలీస్ స్టేషన్‌లో ప్రతి ఫంక్షనల్ వెర్టికల్ పనితీరు గురించి ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.ఎన్‌బిడబ్ల్యు లు పెండింగ్‌లో లేకుండా చూడాలని,




వాటి అమలును వేగవంతం చేయాలని ఆదేశించారు.పాత నేరస్థులు, రౌడీ షీటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి అవసరమైన కౌన్సెలింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. వారిని తిరిగి సమాజంలో సక్రమంగా జీవించేలా ప్రోత్సహించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లలో నమోదైన గ్రేవ్ కేసులలో (తీవ్రమైన నేరాలు) నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు పటిష్టంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు.నాణ్యతతో కూడిన దర్యాప్తు మాత్రమే నేరస్తులకు శిక్ష పడేలా చేస్తుందని గుర్తు చేశారు.పోలీస్ డైల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని,బాధితులకు తక్షణ సహాయం అందించాలని జిల్లా ఎస్పీస్పష్టం చేశారు.ఎస్పీ ప్రత్యేకంగా జీరో ఎఫ్ఐఆర్ ప్రాముఖ్యతను చెప్పారు. ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరం జరిగినా, బాధితులు ఏ పోలీస్ స్టేషన్‌కు వెళ్లినా, తక్షణమే జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులకు పూర్తి సహకారం అందించాలని, జీరో ఎఫ్ఐఆర్ కేసుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే, వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఇది ప్రజలకు మరింత అందుబాటులో ఉండేలా పోలీసింగ్ సేవలను అందిస్తుందని ఆయన వివరించారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీలు మురళీధర్,హనుమంత్ రావుతాండూర్, పరిగి, వికారాబాద్, ఏఆర్ డిఎస్పి, జిల్లా ఇన్‌స్పెక్టర్లు,సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, జిల్లా ఎస్ఐ అధికారులు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు,తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో బుద్ధినితో నా ప్రయాణం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నాటక ప్రదర్శన

**క్రైమ్ మిర్రర్ (నల్లగొండ ప్రతినిధి) :** నల్లగొండ జిల్లా కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్డులోని కోటిరెడ్డి ఫంక్షన్ హాల్ లో బుద్దిస్ట్ సొసైటీ మరియు పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యములో మంగళవారం సాయంత్రం గం.07:00లకు బుద్ధినితో నా ప్రయాణం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రెండున్నర గంటల నాటిక ప్రదర్శన నిర్వహించారు. బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ గారి జీవిత వృత్తాంతం ఆధారంగా రూపొందించిన తెలుగు నాటకం. బాల్యం, విద్య, సామాజిక మార్పుకోసం, సాంస్కృతిక మార్పు కోసం, అంబేద్కర్ జీవితంలో ప్రభావం చూపిన ముఖ్యమైన బుద్ధుని రచనలు ఆధారంగా నాటకం రూపొందించారు..జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు,మేధావులు,ప్రజా,అంబేద్కర్ సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని తిలకించారు..నిర్వాహకులు బుద్దిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు పరందాములు,సంకు లింగయ్య,నామ వెంకటేశ్వర్లుసంకు హరి,నూనె విష్ణు,మండల ఆంజనేయులు,ఏకుల రాజారావు గోలి మల్లేశం,జిలుగు రామయ్య లక్ష్మయ్య ,పంబాల అనిల్ కుమార్, పెరుమాళ్ల ప్రమోద్ కుమార్, బొల్లు సైదులు,పాలగుడు నాగార్జున ,దొడ్డి కైలాష్ ,సంకు శంకర్,గోలి సైదులు, బాజ మనోజ్,అద్దంకి బుచ్చిరాములు,మధుసూధన్,వివిధ ప్రజా సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.





## వర్షాల కోసం శివలింగానికి అంజనేయ స్వామికి జలాభిషేకం...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వర్షాలు కురవాలని వేడుకుంటూ వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ గుబ్బడి పత్తేపూర్ గ్రామంలో ఆంజనేయ స్వామికి,శివలింగనికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు, ఇంటింటి నుండి బిందెలతో తెచ్చిన నీటితో జలాభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు విస్తారంగా వర్షాలు కురిసి చెరువులు జలకళ సంతరించుకోవాలని,పంటలు సమృద్ధిగా పండాలని,పిల్లాపాపలతో సుఖంగా ఉండాలని గ్రామస్తులు కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన ఆలూరు సాంబశివారెడ్డి

**అనంతపురం, జూలై 15(క్రైమ్ మిర్రర్):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, అనంతపురం జిల్లా నేత ఆలూరు సాంబశివారెడ్డిని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో పాటు, పార్టీకి చెందిన అన్ని అనుబంధ విభాగాల పర్యవేక్షణ బాధ్యతను తాత్కాలికంగా అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఈ నేపథ్యంలో ఆలూరు సాంబశివారెడ్డి తాడేపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి, తనకు ఈ బాధ్యతలను అప్పగించినందుకు వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. "వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దశ నుంచి నేను జగనన్న పాదయాత్రకు, ప్రజా ఉద్యమానికి భాగస్వామిగా ఉన్నాను. నాకు ఇచ్చిన ఈ నూతన బాధ్యతలు గర్వకారణం మాత్రమే కాదు ు పార్టీ పట్ల నా నిబద్ధతను మరింత బలపరిచే బాధ్యతగా చూస్తున్నాను.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నేను పార్టీని రాష్ట్రవ్యాప్తంగా మున్ముందు బలోపేతం చేయడంలో నిబద్ధతతో పనిచేస్తాను.అలాగే, పార్టీకి చెందిన 30 అనుబంధ విభాగాలపై తాత్కాలిక పర్యవేక్షణ బాధ్యతను నిర్వహిస్తూ, వాటి పనితీరును సమీక్షిస్తూ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలలో అవి శక్తివంతంగా ి నిచేసేలా మార్గ నిర్దేశం చేయడం నా ప్రథమ కర్తవ్యం. ప్రతి విభాగం ు యువజన, మహిళ, విద్యార్థి, కార్మిక, రైతు, మైనారిటీ, డాక్టర్లు, ఉపాధ్యాయులు, ఎన్ఆర్ఐలు, తదితర విభాగాలు, ప్రజలతో పార్టీకి అనుసంధానం చేసే వేదికలుగా ఉండాలి.

## ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు

గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా బోనం అమ్మవారికి సమర్పించగా, భక్తి భావనతో నిండిన వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్‌రెడ్డి, కమిటీ సభ్యులు, ఆలయ నిర్వాహకులు, తాజా మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



# భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నా పేదలకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా

**బీబీనగర్, జూలై 15(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఐదు మండలలాలో, మూడు పట్టణాలలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నా పేదలకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం పి.ఆర్.జి ఫంక్షన్ హాల్, బీబీనగర్ లో జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత జరుగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ హెచ్ఎండిఏ పరధి పేరుతో ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చౌటుప్పల్, పోచంపల్లి, బీబీనగర్, బొమ్మలరామారం, భువనగిరి మండలాల్లో భూ పంపిణీ నిషేధాన్ని పెట్టడం వల్ల అప్పటికే అనేకమంది పేదలు ఆయా మండలాల్లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నారని అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు పలుమార్లు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు పట్టాదారు పాసుబుక్కుల కోసం దరఖాస్తులు పెట్టుకున్న నేటికీ ఎవరు కూడా వారి సమస్యను పరిష్కరించలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ, జిల్లాలు ఏర్పడ్డ నేటికీ పేదలు సాగు చేసుకుంటున్న భూములకు మాత్రం పట్టాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి




ప్రభుత్వం భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న వారందరికీ వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీబీనగర్ లో ఈనెల 23,24 తేదీలలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మిగులు భూములు పేదలకు పంచి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని, గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని కోరుతూ చేపట్టబోయే ఉద్యమాన్ని గురించి చర్చిస్తామని తెలిపారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి. నాగయ్య, ఆర్. వెంకట్రాములు పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌలు, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, బొయ యాదయ్య, దొడ్డి బిక్షపతి, కొండపురం యాదగిరి, బొడ్డు కిషన్, మెతుకు అంజయ్య, గాడి శ్రీనివాస్,మానే సాలయ్య, ప్రసాదం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాలపై ఆసక్తి చూపాలి

- ఎన్నికల్లో డబ్బు ప్రభావం తగ్గిస్తామె అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం అవుతుంది
- బూతులు తిడితేనే నిజమైన నాయకుడు అవుతాడనేదే భ్రమ
- యువత ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి: రామచంద్ర రావు








**కోదాడ జులై 15 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ : ప్రధాని మోడీ నేతృత్వంలో భారత్ విద్య వైద్య రక్షణ ఆర్థిక సాంకేతిక రంగాలలో రికార్డు స్థాయిలో అభివృద్ధి దశకు చేరి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామ చందర్ రావు స్పష్టం చేశారు. కోదాడ శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసంగించారు. కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన తాను సొంత ప్రాంతం మమకారంతో బాధ్యత చేపట్టిన తొలి పర్యటన ఇదేనని పేర్కొన్నారు... ఇక్కడి జ్ఞాపకాలు తనకెప్పుడూ మధురస్మృతులేనన్నారు.. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పది సంవత్సరాల కాలంలో రహదారుల విస్తరణ శర వేగంగా జరిగిందని రాష్ట్రంలో 13 జాతీయ రహదారులు వందల కోట్లతో నిర్మాణం జరిగిందన్నారు.. . గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర దేశాల ఎదుటచేయి చాచాల్సిన దుస్థితి ఉండేదని అయితే ఇప్పుడు బిజెపి పాలనలో మనమే పేద దేశాలకు అన్ని రంగాలలో సహాయం చేస్తున్నామని గుర్తు చేశారు కరోనా సమయంలో దేశంలోని 140 కోట్ల మందికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ను సరఫరా చేయడమే కాక ప్రపంచంలోని 150 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్ ని పంపిణీ చేసిన చరిత్ర మనకుందన్నారు. బిజెపి నేతృత్వంలో.. 2047 కల్లా భారతదేశ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. దూకుడుగా వ్యవహరించటం అంటే బూతులు మాట్లాడడం వివాదాలు సృష్టించటం. దాడులు చేయటం కాదని రాజకీయ నేతలు ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలని.. పార్టీ తమకుఅదే నేర్పిందన్నారు.. ప్రతిపక్షాల నేతలు ప్రత్యర్థులే కానీ శత్రువుల కారని వ్యక్తిగత దూషణ సరికాదన్నారు... రాష్ట్రంలో తమ పార్టీ ఇప్పటికే రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే స్థాయికి ఎదిగిందని స్థానిక సంస్థల్లో తమ సత్తా చాటుతామన్నారు.. ఎన్నికలలో ధన ప్రవాహం నిలువరించబడితేనే ప్రజాస్వామ్యం పరిరవిల్లుతుందని. నేటి యువత రాజకీయాలపై ఆసక్తి చూపాలని తెలిపారు భారత దేశ యువత యువకులు ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు పాండురంగారావు తో పాటు పలు అసోసియేషన్ల బాధ్యులు రామచంద్రరావును పూలమాలలో శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సమ్మేళనంలో డాక్టర్ జాస్తి సుబ్బారావు బిజెపి నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు చల్లా శ్రీలత రెడ్డి అక్కిరాజు యశ్వంత్ కనగాల వెంకటరామయ్య, జుట్టు కుండ సత్యనారాయణ. నూనె సులోచన కనగాల నారాయణ నాగాచారి డాక్టర్ రంగాచారి డాక్టర్ రాఘవరావు బొలిశెట్టి కృష్ణయ్య. ఓరుగంటి కిట్టు. న్యాయవాది ఎస్ ఆర్ కె మూర్తి ,మేకల వెంకట్రావు నీల సత్యనారాయణ. పందిరి నాగిరెడ్డి ముత్తినేని సైదేశ్వర రావు, చెన్నకేశవరావు బిజెపి నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు పట్టణ ప్రముఖులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య



**కోదాడ క్రైమ్ మిర్రర్ :** నడిగూడెం :సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం తెల్లవారుజామున విషాదం నెలకొంది. పదవ తరగతి చదువుతోన్న విద్యార్థిని తనూషా మహాలక్ష్మి (14) తరగతి గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనతో తోటి విద్యార్థినులు, సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతురాలు మునగాల మండలం కలకోవ గ్రామానికి చెందిన నిమ్మ వెంకటేశ్వర్లు, వసుంధర దంపతుల కుమార్తె. 2022లో ఏడో తరగతిలో ఈ పాఠశాలలో చేరిన తనూషా, గత మూడు సంవత్సరాలుగా ఇక్కడే చదువుకుంటోంది. ఈ నెల 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు వ్యక్తిగత కారణాలతో ఇంటికి వెళ్లి, 7వ తేదీన తిరిగి పాఠశాలకు చేరింది. గత ఆదివారం తనూషా మహాలక్ష్మిని కలిసేందుకు తల్లి వసుంధర రాగా సోమవారం తండ్రి కూడా వచ్చి వెళ్లునట్లు సిబ్బంది చెప్పారు. కాగా, రాత్రి వరకు కూడా సహ విద్యార్థినులతో కలిసి చదువుకున్న ఆమె, తరగతి గదిలోని ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకొని ప్రాణాలు తీసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనపై స్పందించిన డీఈఓ అశోక్, ఎంఈఓ ఉపేందర్ రావు పాఠశాలను సందర్శించి వివరాలు సేకరించారు. తనూషా ఆత్మహత్యకు గల కారణాలు వెలుగులోకి రావాల్సి ఉంది.”

# అమ్మ గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

**రామన్నపేట,జులై 15 (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామానికి చెందిన బండ్ల కృష్ణ తన స్వగృహంలో అమ్మ అనే పేరుతో గ్రంథాలయాన్ని స్థాపించారు. ఈ విషయం తెలుసుకున్న పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ భవనంలో చైర్మన్ పాలకూర్ల మురళి మంగళవారం తన చేతుల మీదుగా బండ్ల కృష్ణ స్థాపించిన అమ్మ గ్రంథాలయానికి తన వంతు సహాయంగా 100 పుస్తకాలను బండ్ల కృష్ణ కు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాలకుర్ల మురళి మాట్లాడుతూ... బండ్ల కృష్ణ అమ్మ గ్రంథాలయాన్ని స్థాపించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలోని యువత గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలు చరవాణికి దూరంగా ఉండాలని, పుస్తక పఠణాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు. తన ఇంట్లో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసిన బండ్ల కృష్ణను అభినందించి మునుముందు తన వంతు సహాయ సహకారాలు గ్రంథాలయానికి అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ , సిలువేరు శ్రీనివాస్ , చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ నూతన కార్యవర్గం





**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులుగా జిట్ట స్వామి, ఉపాధ్యక్షులు గా గంగారపు గణేష్ ఎన్నికైనారు. చిట్యాల లో మంగళవారం నాడు జరిగిన ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ సమావేశం జరిపి, నూతన కార్యవర్గంను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ సమస్యల పరిష్కారానికి శాయ శక్తులా కృషి చేస్తామని తెలిపారు. యూనియన్ మాజీ అధ్యక్షులు కుక్కల ముత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గండమల్ల శంకర్,మునుకుంట్ల శ్రీను,జిట్ట సైదులు,చింత సురేష్, మహేష్, బరాల వెంకన్న, ఆగు అశోక్, ఐతరాజు గోపాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వనిపాకల చిట్యాల మండలం లో ఈరోజు 2007-08 సంవత్సరంలో పదవ తరగతి చదివిన చిట్యాల లయోలా స్కూల్ పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వనిపాకల విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు బహుకరించారు... ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బాణాల శీనయ్య చారి మాట్లాడుతూ 2007 8 విద్యా సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు మా పాఠశాలకు వచ్చి మా విద్యార్థులు విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయటం వారి సేవా దృక్పథానికి నిదర్శనం ఇలాంటి కార్యక్రమాలు మునుముందు నిర్వహించి పేదవారికి తోడ్పాటు అందిస్తూ ఉండాలని పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు, పాఠశాల విద్యార్థులు కూడా భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండి ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా పెద్ద లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఇమ్రాన్, కరుణాకర్, సురేష్, రామకృష్ణ, రాజశేఖర్ రెడ్డి,లవ కుమార్ మరియు ఉపాధ్యాయులు దంతూరి సైదులు, గంపల రవీందర్ రెడ్డి, చొల్లేటి నరసింహా చారి,కవిత, జ్యోతి, నజీరున్నీసా, విజయ, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




# దళిత నేత దారుణ హత్య



**హత్నూర క్రైమ్ మిర్రర్ జులై 15:** తెలంగాణ లో ఉత్తర భారత దేశ సంప్రదాయం దిగుమతి చేసుకున్నట్లు ఉన్నది. రాష్ట్రంలో హత్యలు, దాడులు, అత్యాచారాల పరంపర కొనసాగుతున్నది. తాజగా సోమవారం రాత్రి మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం సమీపంలో కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు అనిల్ ను దారుణంగా హత్య చేశారు గుర్తు తెలియని దుండగులు. ఆయనను తుపాకి తొ కాల్చి చంపినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణ కు వచ్చారు. సంఘటన స్థలంలో తుపాకీ బుల్లెట్లు ఉన్నట్లు గుర్తించారు.





మృతుడు మరెల్లి అనిల్(28) హైదరాబాద్ గాంధీభవన్ నుండి పైతర గ్రామానికి వస్తున్న సమయంలో వెంటాడి, వెంబడించి వరిగుంతం సమీపంలో అత్యంత దారుణంగా కాల్చి చంపారు. మొదట ప్రమాదం జరిగినట్లు అందరు అనుకున్నారు. కాని ఉదయం తుపాకీ తూటాలు కనుగొన్నట్లు సమాచారం. సమాచారం తెలిసిన వెంటనే ప్రభు ఆసుపత్రికి తరలించగా అనిల్ మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. విషయం తెలుసుకున్న దళిత సంఘాలు అభిమానులు భారీ ఎత్తున ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆందోళన నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరుగుతున్నమని జిల్లా ఎస్పి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత ఈ.ఎన్.టి వైద్య పరీక్షలు

**యాదాద్రి భువనగిరి.జూలై15.(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల మండల్ కేంద్రం, దండుమల్కాపూర్ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మంగళవారం ఆశ్రయ్ ఆకృతి సంస్థ - కమ్యూనిటీ ఔట్రీచ్ ప్రోగ్రామ్ నిర్వహించిన ఈ.ఎన్.టి, హియరింగ్, ఇతర వైకల్య స్క్రీనింగ్ వంటి పరీక్షలను విద్యార్థులకు ఉచితంగా అందించారు. క్వాల్కమ్ సంస్థ సహకారంతో క్యాంపులు నిర్వహించి సమస్య గుర్తించబడిన విద్యార్థులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్బర్ పాషా, స్వప్న, ఈ ఎన్ టి స్పెషలిస్ట్ డాక్టర్ ఈ.పద్మజ, ఆడియోలాజిట్ డాక్టర్ భార్గవ్ రావు,మహేష్, మల్టీ డిసిప్లినరీ రెహాబ్ స్పెషలిస్ట్ నరేంద్ర,ఆశ్రయ్ ఆకృతి బృందం ఈ శిబిరంలో పాల్గొన్నారు.






## 146వ నేత్రదానం

### లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో నేత్రదానం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిచ్చా మున్సిపల్ పరిధిలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఉన్న దోనూరి బుచ్చిరెడ్డి వయసు 75 సంవత్సరాలు 15.07.2025 రోజు ఉదయం 11 గంటలకు చనిపోవడం జరిగింది ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల సభ్యులు వెళ్లి మరణానంతరం నిద్ర దానం యొక్క ప్రాముఖ్యతను వివరించగా కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించారు మూడున్నర సమయంలో లైన్స్ క్లబ్ ఆఫ్ నలగొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ కోఆర్డినేషన్ చంద్రశేఖర్ చిరునోముల, టెక్నీషియన్ బచ్చల కూర జానీ చే నేత్రాలు స్వీకరించడం జరిగింది లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల సభ్యులు ప్రధాన కార్యదర్శి రేగుల గడ్డ నరసింహ, ట్రెజరర్ శ్రీకాంత్ కొల్లోజు, మెంబర్స్ భాస్కర్ రెడ్డి వరకాంతం, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు

## ప్రధానమంత్రి సురక్ష బీమాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆమనగల్లు మేనేజర్ తిరుపతి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనను ప్రజలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ అమనగల్లు బ్రాంచ్ మేనేజర్ తిరుపతి అన్నారు. సోషల్ సెక్యూ రిటీ స్కీమ్స్ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. సంవత్సరానికి రూ. 20 చెల్లించి ఏడాదికి రెండు లక్షల ప్రమాద బీమా పొందడానికి అవకాశం వుందన్నారు. 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు అర్హులు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన సంవత్సరానికి రూ. 436 చెల్లించి రెండు లక్షల జీవిత బీమా పొందవచ్చని తెలిపారు. 18 నుండి 50 సంవత్సరాల వారు అర్హులు ఫిషింగ్ కాల్స్ ద్వారా సేవింగ్ కాల్స్ ద్వారా ఆన్లైన్ ద్వారా జరిగే ఫ్రాడ్స్ పై అవగాహన కల్పిస్తున్నమన్నారు. బ్యాంకు నుంచి ఎలాంటి ఓటీపీలు, సివివి నెంబర్లు అడిగే అవకాశం ఉండదని సూచించారు. ఎలాంటి ఫోన్ కాల్స్ వచ్చిన వెంటనే 1930 కి కాల్ చేసి తెలపాలని కోరారు.



# అనిల్ హత్యను ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలి మీనంపల్లి కిషన్ రావు



మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అనిల్ ను హత్య చేయడం అత్యంత దారుణం మని తుర్కల ఖానా పూర్ మాజీ ఎంపిటీసీ మీనంపల్లి కిషన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. కొల్చారం మండలం పైతర గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అనిల్ హైదరాబాదులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయమైన గాంధీ భవన్ నుంచి తిరిగి ఇంటికి వస్తుండగా కొల్చారం మండలం వరిగుంతం గ్రామం సమీపంలో గుర్తు తెలియని దుండగులు మాటు వేసి దారుణంగా తుపాకులతో హత్య చేయడం సహించరానిదని పేర్కొన్నారు. చిన్న వయసులోనే రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ లో ఎదుగుతుండడాన్ని చూసి ఓర్వలేకే అనిల్ ను మట్టు పెట్టారని అన్నారు. దుండగులు ఎంతటి వారైనా పట్టుకుని శిక్ష పడేలా పోలీసులను ప్రభుత్వము ఆదేశించాలని మీనంపల్లి కిషన్ రావు డిమాండ్ చేశారు.

# మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా ఇస్లావత్ నాయక్

**శుభాకాంక్షలు తెలిపిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు**



**కూకట్ పల్లి, జులై 15 (క్రైమ్ మిర్రర్) :** మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ నాయక్ ని తెలంగాణ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు నీలం చిరు ఆధ్వర్యంలో కలిసి శాలవా కప్పి, పూల మొక్క తో సన్మానించి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ మెడికల్ అధికారి డా.కార్తిక్, శానిటేషన్ సూపర్ వైజర్ జమీల్, సర్కిల్ జవాన్ లు యాదగిరి, పోచయ్య నాయకులు రమేష్, సాయి కుమార్, రూబీన్, వెంకటేష్, పవన్, రాములు, భూపాల్, సుభాష్ గౌడ్, రవి, తదితర ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# దిల్ కుష్ నగర్ లో ప్రభుత్వ ఉన్నత నూతన పాఠశాల మంజూరు

**బాలానగర్, జులై 15 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని దిల్ కుష్ నగర్ వాసుల చిరకాల స్వప్నం పేద, మధ్యతరగతి బాల బాలికల కొరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలనీ స్థానికులు విజ్ఞప్తి చేశారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే విద్యాశాఖ అధికారులతో మాట్లాడి పాఠశాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని కోరడంతో స్పందించిన అధికారులు పాఠశాల ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు చేశారు. ఈ సందర్భంగా స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి స్థానికులతో కలిసి దిల్ కుష్ నగర్ కమ్యూనిటీ హాల్ ను సందర్శించి బిల్డింగ్ లో మౌలిక వసతులు సరిగ్గా ఉన్నాయా లేదా ఒకవేళ లేనిపక్షంలో కొత్త హంగులతో మరమ్మతులు చేయడానికి సంబంధిత అధికారులను ఆదేశించారు.

# నిక్కచ్చికతకు, నైతిక విలువలకు టీయూడబ్ల్యూజె పని చేస్తుంది

**టీయూడబ్ల్యూజె(ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్**




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నిక్కచ్చికతకు, నైతిక విలువలకు టీయుడబ్ల్యూజే (ఐజేయు) సంఘం పనిచేస్తుందని టీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్ అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ఉమామహేశ్వర పుణ్యక్షేత్రమైన ఆలయ ప్రాంగణంలో టి యు డబ్ల్యు జె జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా నూతన కమిటీ మొదటి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, జర్నలిస్టుల ప్రయోజనాలను కాపాడే విషయంలో రాజీలేని పోరాటం చేస్తుందని, ఏ ప్రభుత్వానికి వత్తాసు పలకబోదని అన్నారు. నైతిక విలువలతో కూడిన జర్నలిజం కావాలనుకునేవారు అది రాజకీయ పార్టీలకైనా, ఇతరు లకైనా ఐజేయు అవసరం ఉంటుంది తప్పా, ఏ రాజకీయ పార్టీ కొమ్ముకాసే అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటు అయిన జిల్లా కమిటీ నియోజకవర్గాలవారీగా జర్నలిస్టులకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్ మాట్లాడుతూ.. యూనియన్ బలోపేతానికి సమస్యల పరిష్కారానికి ప్రతి సభ్యుడు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ పటిష్టత విషయంలో, సమస్యల పరిష్కార విషయంలో జర్నలిస్టులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని జిల్లా కార్యదర్శి సురేష్ హామీ ఇచ్చారు. యూనియన్ పటిష్టత ఒక అధ్యక్ష కార్యదర్శులదే కాదని ప్రతి ఒక్కరు సహకారం అవసరమని మాజీ జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కొత్త కార్యవర్గం యూనియన్ భవనం కోసం కృషి చేయాలని పలువురు వక్తలు కోరారు. ఈ సమావేశంలో మొత్తం పది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇందులో నాగర్ కర్నూల్ జిల్లా లోని ఉమామహేశ్వర క్షేత్రం తో పాటు అన్ని ప్రధాన ఆలయాల్లో ఉమ్మడి జిల్లాలో ఉన్న గుర్తింపు కలిగిన జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత ప్రత్యేక దర్శనం కల్పించాలని ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు లకు వినతి పత్రం అందజేశారు. నల్లమల్ల ఫారెస్ట్ లో గల అన్ని చెక్ పోస్టులలో ఉమ్మడి జిల్లాలోని జర్నలిస్టులకు టోల్ టాక్స్ ను మినహాయించాలని జిల్లా అటవీశాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కర్ణయ్య, జిల్లా నాయకులు, కార్యవర్గ సభ్యులు, మూడు నియోజకవర్గాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్‌గా సత్యనారాయణ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: జేఏసీ**

**విద్యార్థుల అభ్యున్నతికి జేఏసీ కృషి చేయాలి:డిఇఓ రమేష్ కుమార్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యాయుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆవిర్భవించింది. 25 ఉపాధ్యాయ సంఘాల భాగస్వామ్యంతో మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో దీనిని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఆర్గనైజింగ్ కన్వీనర్, జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ మంగళవారం వెల్లడించారు. ఉపాధ్యాయ జేఏసీ జిల్లా చైర్మన్ గా సత్యనారాయణ రెడ్డి, గౌరవ చైర్మన్ గా జిహెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ జనరల్గా డాక్టర్ శ్రీధర్ శర్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు విజయ్ కుమార్ వెల్లడించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతానికి ఉపాధ్యాయ జేఏసీ పనిచేస్తుందని జేఏసీ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, గౌరవ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ కన్వీనర్ విజయ్ కుమార్ లు తెలిపారు. విద్యారంగం అభివృద్ధికి, పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ విధి విధానాలను అమలు చేసేందుకు జేఏసీ పనిచేస్తుందని తెలిపారు. అనంతరం డిఇఓ రమేష్ కుమార్ ను డిఇఓ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ... ఉపాధ్యాయ జేఏసీ నూతన కమిటీని డిఇఓ అభినందించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకు నూతనంగా ఏర్పడిన ఉపాధ్యాయ జేఏసీ ప్రత్యేకంగా కృషి చేయాలని డిఇఓ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తేనే ప్రభుత్వ ఉపాధ్యాయులకు మనుగడ ఉంటుందని తెలిపారు. డీఈఓ కార్యాలయం నుండి ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సహకార వాతావరణంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు కలిసి పనిచేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యారంగంలో మరింత అభివృద్ధి సాధించవచ్చని చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు విద్యావ్యవస్థ బలోపేతం చేయడం కోసం దాదాపుగా 25 సంఘాలకు పైగా ఒకే తాటిపైకి వచ్చి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడడం జరిగింది. ఈ జాయింట్ యాక్షన్ కమిటీ ద్వారా జిల్లాలో ఉన్నటువంటి అనేకమైన సమస్యలను పరిష్కారం చేస్తూ విద్యావ్యవస్థను బలోపేతం చేయడం కోసం ఏర్పడినటువంటి నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యాయ జేఏసీ గౌరవ చైర్మన్ గా గజిటెడ్ హెడ్మాస్టర్ సంఘం అధ్యక్షులు జె శ్రీనివాసరెడ్డి, జేఏసీ చైర్మన్ గా పిఆర్టి యు ఎస్ అధ్యక్షులు డి సత్యనారాయణ రెడ్డి, సెక్రటరీ జనరల్గా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ శర్మ, జాయింట్ సెక్రటరీగా ఎస్ టి యు టి ఎస్ అధ్యక్షులు మురళి, ఆర్గనైజింగ్ కన్వీనర్ గా ఆర్ యు పి పి టి ఎస్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్, కోశాధికారిగా బీసీటీఏ ప్రధాన కార్యదర్శి సి వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా తపస్ జిల్లా అధ్యక్షులు డి. రాజారెడ్డి, డి టి యు అధ్యక్షులు గుడిపల్లి నిరంజన్, కో కన్వీనర్లుగా డిటిఎఫ్ సభ్యులు జి. శ్రీనివాస్, పి ఆర్‌టి యు టిజి జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ఎస్ జి టి యు జిల్లా అధ్యక్షులు విశ్వేశ్వర్ రెడ్డి, పెటా టిఎస్ అధ్యక్షులు యాదయ్య గౌడ్, టి యు టి ఎఫ్ అధ్యక్షులు రవీందర్, టిజిపిడి పీఈటి అధ్యక్షులు నిరంజన్ యాదవ్, బి టి ఏ సభ్యులు వెంకటేష్, టీఎస్ పిటిఏ అధ్యక్షులు బోరెల్లి రాజు, టిఆర్టిఎఫ్ రమేష్, స్పెషల్ ఎడ్యుకేషన్ సభ్యులు మహేష్, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జేఏసీ ఆర్గనైజింగ్ కన్వీనర్ ఆర్ యు పి పి టి ఎస్ అధ్యక్షులు విజయకుమార్ తెలియజేయడం జరిగింది. నాగర్ కర్నూలు జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, ప్రధానకా ర్యదర్శులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అపన్న హస్తం

**లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, జులై 15 (క్రైమ్ మిర్రర్) :** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కులం హనుమంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేయించారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ గాజులరామారం వాసులు ఉంగరాల వెంకటేశ్వర్ రావు కి రూ. 42,500/-, సిరా కేదార్నాథ్ కి రూ 60,000/-, గోమారం జయ లక్ష్మి కి రూ. 47500/- , 127 డివిజన్ గిరి నగర్ వాసులు తసీన్ బేగమ్ కి రూ. 33,500/-, 128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ వాసులు నల్ల అరుణ్ కుమార్ గౌడ్ కి రూ. 42,500/-, 131 డివిజన్ కుత్బుల్లాపూర్ వాసులు పున్న రఘునాథ్ కి రూ. 60,000/- , పరిపటి అజిత కి రూ . 35,000/-, 132 డివిజన్ జీడిమెట్ల వాసులు నారెడ్ల కార్తీక్ రెడ్డి కి రూ. 40,000/-, ఖతీజ బీ కి రూ. 30,000/-, ధమ్మని సత్యనారాయణ కి రూ. 60,000/-, ప్రగతి నగర్ వాసులు కె .



శ్రీదేవి కి రూ. 60,000/-, బౌరంపేట్ మొహమ్మెద్ బిబి కి రూ. 50,000/-, అఖీనబోయిన మాణెమ్మ కి రూ. 60,000/-, మడి ప్రేమలత కి రూ. 60,000/-, దూలపల్లి వాసులు సురుకొంటి శివ రాణి కి రూ. 49,000/-, అడల ప్రకాష్ కి రూ. 60,000/-, బాచుపల్లి వాసులు జెర్మయ్య రామనాథుల కి రూ. 60,000/-, సయ్యద్ అహ్మద్ అలీ కి రూ. 60,000/-, కర్రీ ప్రసన్న కుమార్ కి రూ. 30,000/- ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటా

**ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**బాలానగర్, జులై 15 (క్రైమ్ మిర్రర్) :** ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లవేళలా ముందు ఉంటానని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ సర్కిల్, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని అక్షయ కాలనీలో రూ. 43 లక్షల నిధులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో మంగళవారం స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, స్థానిక ఇంటి యజమానుల అసోసియేషన్ సంఘం, కంపెనీ యజమానుల సంఘం ప్రతినిధులతో కలిసి రోడ్డు పండ్లను ప్రారంభించారు. అనంతరం కమిటీ సభ్యులతో కలిసి కమ్యూనిటీ హాల్ లో మిగిలి ఉన్న కమ్యూనిటీ హాల్



పనులను కూడా పూర్తి చేయాల్సిందిగా కాలనీవాసులు కోరడంతో అతి త్వరలో ఆ పనులు కూడా ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దిడి ప్రభాకర్, హరిబాబు,అలెక్స్, శ్రీరాములు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, దుర్గారావు, పాల్గొన్నారు.

# ఘనంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ జన్మదిన వేడుకలు

**జిహెచ్ఎంసి కార్మికులకు చీరలు, అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసిన యువనేత గాదె శివ చౌదరి**

**కూకట్ పల్లి, జులై 15 (క్రైమ్ మిర్రర్) :** టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. యువనేత గాదె శివ చౌదరి ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీలో పేదవారికి, అలాగే జిహెచ్ఎంసి లో పనిచేసే కార్మికులకు చీరల పంపిణీ చేశారు. అనంతరం వివేకానంద నగర్ కాలనీలోని రాజేశ్వరి అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ చౌదరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ లాంటి వ్యక్తి కూకట్ పల్లి నియోజకవర్గానికి రావటం మనందరి అదృష్టమన్నారు. మన కోసం ప్రతినిత్యం 16 గంటలు పని చేస్తున్నారన్నారు. అటువంటి వ్యక్తి పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండడానికి కారణం సిగాచి పరిశ్రమలో 52 మంది, అలాగే కల్తీ కల్లుతో 9 మంది మరణించడం. అయినప్పటికీ కూడా వారి అభిమానులు కూకట్ పల్లి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పుట్టినరోజు కార్యక్రమాలు, సేవ కార్యక్రమాల రూపంలో నిర్వహించడం జరిగింది. ఈ విషయంలో అందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. గత ప్రభుత్వం వల్ల మనం ఎలా మోసపోయేమో వివరించారు శివ చౌదరీ. మన భవిష్యత్తు మారాలంటే కార్పొరేటర్ కు, ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాల్సిందే అన్నారు. బండి రమేష్ ని మనం



గెలిపించుకోవాలి, అలాంటి నాయకుడు పుట్టినరోజులు వేడుకలలో మేము భాగం అవ్వడం ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, టీపీసీసీ సెక్రెటరీ గాలి బాలాజీ, అవనిగడ్డ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మూర్తి, డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ నితీష్ గౌడ్, జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ జ్యోతి, బి బ్లాక్ మహిళా ప్రెసిడెంట్ సంధ్య, వైస్ ప్రెసిడెంట్ కల్పన, బండి సుధా, హరి ప్రసాద్ నాయుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, బ్లాక్ మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమస్యలపై ప్రభుత్వ కార్యదర్శి, సిఎండిఎ డా.టి.కె. శ్రీ దేవి కి వినతిపత్రం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, జులై 15 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి, కమీషనర్%ు%డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (ఎంఎ, యుడి డిపార్ట్మెంట్) డా.టి.కె. శ్రీదేవి ని మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నో సంవత్సరాల నుండి అభివృద్ధికి వెనుకబడి ఉన్న దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలు నాగులూరు డి.పోచంపల్లి, దుండిగల్ అలాగే లంబాడి తాండల అభివృద్ధి, డ్రైనేజీ, మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం డా.టి.కె. దేవి సానుకూలంగా స్పందించి దుండిగల్ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్, మాజీ సర్పంచ్ కావలి గణేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు రాజకీయ రంగంలో కొత్త ఓరవడికను సృష్టించాలి... ఏజీఎం వేణుగోపాలరావు

**విద్యార్థులు విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి**

**కూకట్ పల్లి ఎస్సై కే నరసింహా**




**కూకట్ పల్లి, జులై 15 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థులు విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని రాజకీయ రంగంలో కొత్త ఓరవడికను సృష్టించాలని కూకట్ పల్లి నారాయణ స్కూల్ ఏజిఎం వేణుగోపాలరావు అన్నారు. కూకట్ పల్లి జోన్ భాగ్యనగర్ కాలనీలోని నారాయణ పాఠశాల (ఈ కే పీ బ్రాంచ్) విద్యార్థుల క్యాబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నాయకులను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏ జీ ఎం వేణుగోపాల్ రావు, కే. నరసింహా (కూకట్ పల్లి ఎస్సై) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ జీ ఎం వేణుగోపాల్ రావు మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి సత్ప్రవర్తన కలిగిన ఉన్నతమైన కొత్త ఆలోచనలతో అన్ని రంగాలలో ముందడుగు వేయాలని తెలిపారు. ఎస్సై నరసింహా మాట్లాడుతూ దేశానికి కావాల్సింది ఉత్తమమైన నాయకులు ఆ నాయకత్వపటిమను విద్యార్థి దశ నుండే అలవాటు పడాలని విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి సుజాత, ఆర్ ఐ కృష్ణ, అకాడమిక్ డీన్ రంజిత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సుమయ్యా, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఊడ్చని యంత్రం..ఊహించని ఖర్చు!

### ఒక చిన్న ఊడ్పుడు కోసం రూ.60 లక్షలు ఖర్చు?

**మిర్యాలగూడ, జూలై 15 (క్రైమ్ మిర్రర్):** వినోదానికి వినిపించినట్టున్నా ఇది నిజం. మిర్యాలగూడ మున్సిపాలిటీ మౌలిక సదుపాయాల అభివృద్ధి పేరుతో సుమారు 60 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన స్వీపింగ్ మిషన్ ఇప్పుడు పని చేయకుండా ఓ మూలన పడిపోయింది. రోజూ ఊడ్చాలని కొనుగోలు చేసిన యంత్రం, ఒక్కసారైనా ఊడ్చిందా అన్న దానిపై అధికారులు కూడా గాడితప్పిన ట్రాక్టర్‌లా ఊరుతూ మాట్లాడుతున్నారు!స్థానికులు వ్యాఖ్యానిస్తూ..ఇది వర్కౌట్ కాకపోతే, మ్యూజియంలో పెట్టి టికెట్ పెట్టండి మరి అంటూ సెటైర్లు వేస్తున్నారు. ఇప్పటికే చేతిలో పారిశుధ్య కార్మికులు ఉన్నప్పుడు, ఈ 'లీడ్లెస్ వాకర్'ను ఎందుకు కొన్నారు అన్నదానిపై జవాబులేమీ రావడం లేదు. ప్రజాధనం 'జంక్ యార్డ్' ప్రాజెక్టులకు ఎలా దారితీస్తుందో ఈ ఉదాహరణ చాలు అంటున్నారు విశ్లేషకులు.

# వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి..

### మోటార్ వెహికిల్ ఇన్స్ స్పెక్టర్ సురేందర్ రెడ్డి.

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రోడ్డు నిబంధనలు పాటించని మోటార్ వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని మోటార్ వెహికిల్ ఇన్స్ స్పెక్టర్ సురేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో వాహన తనిఖీలు చేపట్టారు.అధిక లోడుతో వెళ్తున్న టిప్పర్ ని సీజ్ చేసి జరిమానా విధించారు.అదే విధంగా మరి కొన్ని వాహనాలకు జరిమానాలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన తనిఖీలు నిరంతరం సాగుతాయని,పన్నులు చెల్లించకుండా ఫిట్ నెస్ లేకుండా రహదారుల పైకి వస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానా తప్పదని చెప్పారు.రోడ్లపై పరిమితికి మించి అధికలోడుతో తిరుగుతున్న లారీలు టిపర్ల యజమానులు పరిమితి మించకుండా చూసుకోవాలన్నారు.ఎవరైనా రోడ్డు భద్రత నిబంధనలు పాటించకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ తనిఖీలో సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళలకు వరంగా మారిన ఇందిరా మహిళా శక్తి పథకం

- తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి లక్ష్యం స్వయం సహాయ సంఘం మహిళలకు ఇకనుండి 10 లక్షల లోన్ భీమా మరియు ప్రమాద బీమా
- ఇందిరమ్మ ఇళ్లు కట్టుకుంటే గృహ ప్రవేశానికి శారి, పంచె తీసుకొని మీ గృహ ప్రవేశానికి వస్తా - వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి






**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి లక్ష్యమని వనపర్తి శాసనసభ్యులు తుడి మెఘా రెడ్డి అన్నారు. ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వనపర్తి నియోజకవర్గంలోని ఆర్.జి. గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మెఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళల ఆర్థిక స్వావలంబనకు పెద్ద పీఠ వేయడం జరుగుతుందన్నారు. ఒకప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి మహిళలకు పావల వడ్డీ రుణాలు అందించిందని, గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో మహిళలకు పావులా వడ్డీ రుణాలు అందించలేకపోయిందన్నారు. తిరిగి ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మొదటి సంతకం చేశారన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాకుండా బస్సులకు యజమానులను చేసేందుకు రాష్ట్రంలో మహిళా సంఘాలకు 1000 బస్సులను ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా వనపర్తి జిల్లాకు ఆరు బస్సులు రావడం జరిగిందన్నారు. ఇప్పుడు ఒక్కో బస్సు ద్వారా నెలకు రూ.69 వేలు అద్దె రూపంలో మహిళా సంఘాలకు ఆదాయయం సమకూరుతుందన్నారు. ప్రతి జిల్లాలో జిల్లా మహిళా సమాఖ్య భవనాలు ఉండాలనే ఉద్దేశంతో ప్రతి జిల్లాకు ఐదు కోట్ల రూపాయల వ్యయంతో మహిళా సమాఖ్య భవనం మంజూరు చేసింది అన్నారు. వనపర్తి జిల్లాలో సైతం మహిళా సమాఖ్య భవనం నిర్మాణంలో ఉందని త్వరలోనే పూర్తి చేసి మహిళలకు అప్పజెప్పడం జరుగుతుందన్నారు. 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇంకా ఎవరికైనా రానివారికి నెల రోజుల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపించి అర్హులందరికీ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా 5 లక్షల రూపాయల ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లాలో 2 మెగా వాట్ ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా పెట్రోల్ బంకులు నిర్వహించి వాటి ద్వారా లబ్ధి చేకూర్చడానికి పెట్రోల్ బంకులు మంజూరు చేయడం జరిగింది. మహిళా సంఘాలలో ఉన్న సభ్యులకు ఇకనుండి ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల బీమా ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా లోన్ భీమా సైతం కల్పించడం జరిగింది. లోన్ తీసుకున్న మహిళా చనిపోతే లోన్ మాఫీ అవుతుందన్నారు. రాష్ట్రంలో పేదలందరికీ సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది. ఎన్నో సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల కొరకు ఎదురుచూస్తున్న మహిళలకు ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసింది. వనపర్తి జిల్లాలో 5350 కొత్త రేషన్ కార్డులు మంజూరైనట్లు తెలియజేశారు. ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని ఇప్పుడు మంజూరైన వారందరూ వారందరూ ఇల్లు కట్టుకుంటే గృహప్రవేశానికి సారీ, పంచేతో గృహప్రవేశానికి వస్తానని హామీ ఇచ్చారు. ఇప్పుడు మంజూరు కానీ వారికి మలి విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పెళ్లి అయిన రెండు నెలల్లోనే అందజేయడం జరుగుతుందన్నారు. పేద కుటుంబాల్లో పెళ్లి జరిగితే తులం బంగారం, మహిళలకు 2500 ఆర్థిక సహాయం, పెన్షన్లు వంటి కొన్ని హామీలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని సైతం త్వరలోనే తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఒక కుటుంబం బాగుండాలంటే ఆ కుటుంబంలో మహిళ విద్యావంతురాలు, ఆర్థిక స్వావలంబన పొంది ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిందన్నారు. మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు ముందుకు వస్తె రుణాలు ఇచ్చి ప్రోత్సహించేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వ్యాపారాలు చేసేందుకు నైపుణ్య శిక్షణ సైతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే జిల్లాలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా మహిళా సమాఖ్యలకు, మండల మహిళా సమాఖ్యలకు స్వంత భవనాలు ఉండేందుకు మహిళా సమాఖ్య భవనం మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు 50 వేల ఏకరూప దుస్తులను మహిళా సంఘ సభ్యుల ద్వారానే కుట్టించడం జరిగిందన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు తమకిష్టమైన రంగాల్లో వ్యాపారం చేసుకోడానికి ముందుకు వస్తె ప్రభుత్వం బ్యాంకు రుణాలు ఇప్పించి ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పి.డి.డీఆర్డిఒ ఉమా దేవి వనపర్తి జిల్లాలో మహిళా సాధికారితకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. అనంతరం ప్రతి మండల సమాఖ్య నుంచి 5 మంది ఉత్తమ మహిళా సంఘాల సభ్యులకు సన్మానం చేశారు. 2025- 26 సంవత్సరానికి వడ్డీ లేని బ్యాంకు రుణాలు రూ.29.28 కోట్ల చెక్కును మహిళా సంఘాలకు ఇచ్చారు. మహిళా సంఘాలకు ప్రమాద బీమా, లోన్ భీమా చెక్కు రూ. 16,10,000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, పెబ్బేరు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మాజీ ఎంపీపీ కిచ్చ రెడ్డి, శంకర్ ప్రసాద్, మండల సమాఖ్య అధ్యక్షులు సంధ్యారాణి, నిర్మల, స్వప్న, ఇందిరా, మహేశ్వరి, శాంతమ్మ, శ్రీలత రెడ్డి, ధనలక్ష్మి కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.